05ATP07_05ATP07.qxd 07-05-2025 PM 10:37 Page 1



## ఆర్డీడి సంస్థ ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్ధించాలి

యాడికి, మే 7, ప్రభాతవార్త



వామపక్షాల ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఆర్డిటి సంస్థ నకు సంబంధించిన ఎఫ్‌సి ఆర్‌ఏను పునరుద్ధరించా లని కోరుతూ బుధవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యం లో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి నకు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూ ఆ.ర్డి.టి. ట్రస్ట్ 1969 వ సంవత్సరంలో విన్సెంట్ ఫెర్రర్, అన్నె ఫెర్రర్ దంపతులచే ప్రారంభించారని,కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం నిర్మూలించడానికి ఈ సంస్థ ఎంతగానో కృషి చేసిందని అన్నారు. ఆర్డిటి సంస్థ సేవలను కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేయడం బాధాకరమన్నారు. సంస్థ సేవలు అమోఘమని అద్వితీయమని నిరుపేద జీవితాలలో ఆశాజ్యోతి గా పేరు ప్రఖ్యాతిగాంచిన సంస్థ సేవలు కొనసాగేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డికు వినతి పత్రం ద్వారా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఎం మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ యాదవ్, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి మోహన్ సిపిఐ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో అమ్మవారి జయంతి ఉత్సవాలు



ప్రత్యేక కళాశాలతో ఊరేగింపుగా వెళుతున్న దృశ్యం

యాడికి, మే 7, ప్రభాతవార్త

మండల కేంద్రం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు బుధవారం అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి జయంతి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకంగా నిర్మితమైన వజ్రాల చీరను అలంకరించారు. సుప్రభాత సేవ లో భాగంగా 101 కళశాలతో లక్ష్మీ భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ఆర్యవైశ్య మహిళా భక్తులు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు పూజలు చేశారు. సాయంత్రం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి రథోత్సవం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదములతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు.

## గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, మే 7 ప్రభాతవార్త

తాడిపత్రి లోని గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాములో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాల పట్ల అవగాహన కల్పించారు. చిన్నతనం నుండి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం కథలు చెప్పించడం, డ్రాయింగ్ నేర్పించడం జరిగింది. పిల్లలు పాటలు డాన్స్ చేయడం జరిగినది, డ్రాయింగ్ పోటీలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా చర్చి స్కూలు ఉపాధ్యాయులు రాంబాబు, రిటైర్డ్ ఉపాధ్యాయులు జి. ఆదినారాయణస్వామి, ఎస్ వీరారెడ్డి, బి వెంకటరమణప్ప, సూర్యనారాయణ రెడ్డి, గ్రంథాలయ అధికారి బి. రవికుమార్ నాయుడు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ఏర్పాటు చేసిన దృశ్యం

తాడిపత్రిటౌన్, మే 7 ప్రభాతవార

తాడిపత్రి పట్టణానికి చెందిన రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సెంటర్ ఫర్ నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఆధ్వర్యంలో అమరావతి వెలగపూడి సచివాలయం బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవికాలంలో సచివాలయం కు వచ్చే ప్రజలకు, కార్మికుల దాహార్తిని తీర్చాలన్న ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏ ర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సెంటర్ ఫర్ నేషనల్ ఇంటిగ్రిటీ సభ్యులు భీమ్ రెడ్డి శివప్రసాద్ రెడ్డి, ఎస్. ఈ అరవింద్, లింగారెడ్డి, తిరుమలరావు, కుమార్, లక్ష్మణరావు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్టు బహుకరణ



కిట్టును అందిస్తున్న నాగవేణి

ఓబుళదేవరచెరువు, మే 7, ప్రభాతవార్త

మండలంలోని మిట్టపల్లికి చెందిన వాలీబాల్ క్రీడాకారులకు బుధవారం వాల్మీకి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, టిడిపి మహిళా నాయకురాలు నాగవేణి క్రీడాపరికరాలతో కూడిన కిట్టును బహుకరించారు. యువత విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగపడతాయే ఉద్దేశ్యంతో వారికి కిట్టును అందించినట్లు ఆమె తెలిపారు. యువతను ప్రోత్సహించేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

తనకల్లు, మే 07 ప్రభాతవార్త

తనకల్లు మండల పరిధిలోని చీకటిమానపల్లి సమీపంలో రాబడిన సమాచారం మేరకు ఎస్సై గోపి వారి సిబ్బంది కలిసి బుధవారం పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నారు. ఎస్సై గోపి తెలిపిన మరిన్ని వివరాల మేరకు మండల పరిధిలోని చీకటిమానపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో వెంటనే దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుమందిని అరెస్ట్‌చేసి వారి వద్ద నుండి రూ.1700 నగదు స్వాదీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపి పేర్కొన్నారు.

మన్యం వీరుడు అల్లూరి పోరాటం...

## తరతరాలకు స్ఫూర్తిదాయకం

- ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు...



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నివాళులర్పిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్ మే 7 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ మాట్లాడుతూ బ్రిటీష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు పోరాటపటిమను కొనియాడారు. బ్రిటీష్ వారి నిరంకుశ చర్యలు వలన ప్రజలు ఎదుర్కొంటున్న దీనస్థితిగతులను పరిశీలించి ప్రజలను చైతన్య పరిచి విప్లవానికి నాంది పలికాడన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల వయసు లోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. ఆయన దేశభక్తి స్ఫూర్తి, భారతీయ జాతీయవాదం జ్వాలలను రేకెత్తించిందని, దేశంలో బ్రిటిష్ పాలకుల దోపిడీ, దురాగతాలు, దమనకాండలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. సీతారామరాజు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో గొప్ప ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, తెలుగు జాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమని, ఆయన త్యాగశీలిని, పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఒ రవిరాంనాయక్, ఆర్ ఐ పవన్ కుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, ఆర్ ఎస్ ఐ మగ్బూల్, ఏఆర్‌ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్.జగన్‌పై కోపంతో సీమ ప్రాజెక్టులు ఆపడం దారుణం

- సాగునీటి ప్రాజెక్టుల పేరిట భారీ భూదోపిడి
- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, మే 7 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై కక్షతో సీమ ప్రాజెక్టులను ఆపడం దారుణమని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అనంతపురం జిల్లా అత్యల్ప వర్షపాతం కలిగిన ప్రాంత మన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించి 2012లోనే జిల్లాకు నీటిని తీసుకొచ్చారన్నారు. జిల్లాకు వర ప్రసాది అయిన హంద్రీనీవా ద్వారా అనేక ప్రాజెక్టులకు, చెరువులకు నీరు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. అందుకోసమై గతంలో వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి 6,300 క్యూసెక్కులకు హంద్రీనీవా కాలువ వెడల్పునకు టెండర్లు పిలిచారన్నారు. అయితే నేడు చంద్రబాబునాయుడు 3,850 క్యూసెక్కులకే పరిమితం చేస్తూ పనులు చేపడుతుండటం దుర్మార్గ కరమన్నారు. దీని వల్ల ఆశించిన స్థాయిలో నీటిని తీసుకురాలేమని పేర్కొన్నారు. అదే విధంగా రూ.5వేల కోట్లతో గాలేరి నగరిని హంద్రీనీవాకు అనుసంధానం చేస్తూ వైసిపి పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పనులు ప్రారంభించి రూ.15వేల కోట్లు ఖర్చు కూడా చేశారన్నారు. కానీ టిడిపి అధికారంలోకి రాగానే ఆ పనులను నిలిపివేశారన్నారు. వీటితోపాటు రెండో దశలో లైనింగ్ పనుల వల్ల భూ గర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని, లైనింగ్ పనులను ఆపాలని ఈ ప్రాంత ప్రజలు ఆందోళనలు చేస్తున్నా కమీషన్ల కోసం పనులను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అమరావతి పేరిట లక్షల కోట్లు అప్పులు చేసి అక్కడే ఖర్చు పెడుతున్నారని, ఆ ఖర్చంతా భరించాల్సిన బాధ్యత అన్ని ప్రాంతాలపైన ఉందన్నారు. ఇప్పటికైనా రాయలసీమ అభివృద్ధి పట్ల చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి గోగుల పుల్లయ్య, ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీగా బొందలదిన్నె నారాయణస్వామి

అనంతపురం న్యూటౌన్, మే 7 ప్రభాతవార్త



మాదిగ ఉద్యోగుల సమాఖ్య అనంతపురం జిల్లా జాయింట్ సెక్రటరీగా బొందలదిన్నె నారాయణస్వామి గారిని నియమించడం జరిగింది. ఈయన ప్రస్తుతం రాయదుర్గం నియోజక వర్గంలోని డి.హీరేహల్ ఎం.పి.డి.ఒ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. ఎంఈఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీగా అవకాశం కల్పించిన ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్ ఛార్జ్ బండారు శంకర్‌కి ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా సహకరించిన జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్ నాథ్‌కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్పగారి గంగాధర్‌కి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరావుకి, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్‌కి ధన్యవాదములు తెలిపారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే ఉద్యమాలకు ఎంఈఎఫ్ తరపున తప్పకుండా సహకారం అందిస్తానని అన్నారు.

## ప్రజలకు అందుబాటులో నూతన రైస్‌కార్డు ఇతర సేవలు

నంబులపూలకుంట, మే 7 ప్రభాతవార్త

జిఎస్‌డబ్ల్యూఎస్ ప్లాట్‌ఫారంలో ఏడు రైస్ కార్డ్ సంబంధిత సేవలు ప్రారంభించబడుతున్నాయని మండల తహశీల్దారు తెలియజేశారు. కొత్త బియ్యం కార్డు, బియ్యం కార్డుకు సభ్యుల జోడింపు, బియ్యం కార్డు విభజన, బియ్యం కార్డ్ నుండి సభ్యుల తొలగింపు, బియ్యం కార్డు సరెండర్, బియ్యం కార్డులో చిరునామా మార్పు, బియ్యం కార్డులో తప్పు ఆధార్ సీడింగ్ యొక్క దిద్దుబాటు తదిత సేవలను వినియోగించుకోవచ్చున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టరు ఆదేశముల మేరకు..గ్రామ సచివాయములలో క్షేత్ర స్థాయి అధికారుల సమన్వయంతో సమర్ధవంతంగా అమలు చేయబడునన్నారు. సంబంధిత అధికారులు, పౌరులకు అవసరమైన మద్దతు అందించమని మరియు ప్రతి సేవ యొక్క పేర్కొన్న ఎస్‌ఎల్‌ఎలతో సజావుగా పౌర సేవ అందేలా చేయమని వారిని ఆదేశించడమైనది. గ్రామములో గ్రామ సచివాయములు బయట ఈ ప్రకటన ప్రదర్శించడం ద్వారా, దండోరా ద్వారా, వాట్సాప్ గ్రూపుల ద్వారా మరియు స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా గ్రామస్తులకు సమాచారం అందచేయబడునన్నారు. అర్హత కలిగిన పౌరులు అందరూ బియ్యం కార్డు సంబందిత సేవలను సకాలంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్..



వల్లం రాజేంద్ర ప్రసాద్

కదిరి, మే 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యాసంస్థల్లో టెక్నో, ఈ టెక్నో, సి.బ్యాచ్, ఐకాన్,ఒలంపియాడ్, ఐఐటి ఫౌండేషన్, ఐపిఎల్, పేర్లతో విద్యను వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయలు దండుకుంటూ విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న చైతన్య, నారాయణ మాఫియాను బ్యాన్ చేయాలని వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చైనా మాఫియాని స్ఫూర్తిగా తీసుకొని శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు పిఆర్వోల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్ల వద్దకే వెళ్లి ముందస్తు అడ్మిషన్లు చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని అన్నారు. విద్యాసంస్థల లో ముద్రించిన పుస్తకాలు అమ్మ కూడదని నిబంధన ఉన్నప్పటికీ నిబంధన తుంగలో తొక్కుతూ పుస్తకాల రూపంలో రూ పదివేల నుంచి నుంచి 15వేల రూపాయల వరకు విక్రయిస్తున్నా రని మండిపడ్డారు. పుస్తకాల వ్యాపారంతో పాటు స్టేషనరీ వ్యాపారం కూడా చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో చాలా విద్యాసంస్థలు అద్దె అపార్ట్మెంట్లలో నిర్వహిస్తూ అనుమతులు లేకుండా కనీసం విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతా వరణం లేకుండా క్రీడా మైదానం లేకుండా సరైన వసతులు లేకుండా విద్యా సంస్థలు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ లేకుండా,ఫీజులు నిర్ణయించకుండా, కేవలం ఫీజులు వసూలు చేయడమే ధనార్జనే ధ్యేయంగా కంకణం కట్టుకొని విద్యాసంస్థలు నడుపుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మాక్ డ్రిల్‌పై ప్రజలకు అవగాహన



రక్షణ చర్యలపై అవగాహన కలిగిస్తున్న అధికారులు

ఓబుళదేవరచెరువు, మే 7, ప్రభాతవార్త

పాకిస్తాన్‌తో ప్రస్తుతం నెలకొన్న యుద్ధవాతారణ పరిస్థితుల్లో ప్రజలు సురక్షితంగా ఉండేందుకు ఎలాంటి భద్రతాపరమైన చర్యలు తోసుకోవాలి, దాడుల నుంచి ఎలా బయటపడాలి అనే అంశాలపై అధికారులు మాక్‌డ్రిల్ నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించారు. బుధవారం కొండకమర్ల కూడలిలో తహశీల్దార్ అనంతాచారి ఆధ్వర్యంలో ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన దేశంపై పాకిస్తాన్ దాడులు జరిపి అవకాశాలు ఉన్నాయన్నారు. అధికారులు సూచించిన మేరకు ప్రజలు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ కార్యాలయ పర్యవేక్షకులు వెంకటరమణ, ఏపిఓ సుధాకర్, విఆర్‌ఓలు బాలక్రిష్ణ, రమణ, శ్రీలత, బాలప్ప, ఉపాది హామీ పథకం సిబ్బంది, విఆర్‌ఏలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాం

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ
- 15 మందికి ఎంపిడిఓలుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు అందజేత



పదోన్నతులు పొందిన అధికారులతో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, మే 7 ప్రభాతవార్త

ఉద్యోగుల సంక్షేమానికి తమ పాలక వర్గం అత్యధిక ప్రాధ్యన్యత నిస్తోందని, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లాలో 15 మందికి ఎంపిడిఓలుగా పదోన్నతులు కల్పిస్తు బుధవారం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్యతో కలిసి చేతులు మీదుగా ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. తన పాలకవర్గం హయాంలో ఎన్నో ఏళ్లుగా పదోన్నతులు దక్కని అటెండర్ల స్థాయి నుంచి ఎంపిడిఓ స్థాయి వరకు పదోన్నతులు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వర్తించి సంస్థకు గుర్తింపును తీసుకురావాలని సూచించారు. ఆయా మండలాల పరిధిలో మీ పాత్ర కనిపించాలని సూచించారు. ఈ సందర్భంగా ధనుంజయ నాథ్‌కు కళ్యాణదుర్గం విజయసింహారెడ్డికి బ్రహ్మసముద్రం సూర్యనారాయణకు కంబదూరు శివారెడ్డికి వజ్రకరూరు జీలాని బాషాకు శెట్టూరు రెడ్డప్ప పరిగి, పార్థసారధి ఎన్‌పికుంట, కరుణసాగర్ చిలమత్తూరు, బాలకృష్ణుడు సికెపల్లి, నాగేశ్వర్‌శెట్టి రొళ్ల, వెంకట లక్ష్మమ్మ సోమందేపల్లి, కేశవరెడ్డి గుడిబండ, కుమారి నసీమా తలుపుల, మమత దేవి తనకల్లు, నటరాజులకు కొత్త చెరువు ఎంపిడిఓలుగా నియమిస్తూ ఈ సందర్భంగా ఉత్తర్వులు అందించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 120 లీటర్ల బెల్లపు ఊట స్వాధీనం



స్వాధీనం చేసుకున్న బెల్లపు ఊటతో ఎక్సైజ్ శాఖ సిబ్బంది

అనంతపురం వైద్యం మే 7 ప్రభాతవార్త

ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు ఆత్మకూరు మండలంలోని వేపచెర్ల ఎగువ తండా గ్రామ శివారులలో 120 లీటర్ల నాటు సారా తయారీకి వినియెగించే బెల్లపు ఊటను స్వాధీనంచేసుకున్నారు. వేపచెర్ల ఎగువతాండా కు చెందిన లక్ష్మా నాయక్, నారాయణ నాయక్ అనే వ్యక్తులు నాటు సారా తయారు చేస్తున్నట్లు సమాచారం అందిందని ఆ సమాచారం మేరకు తనిఖీలు చేపట్టి బెల్లపుఊటను స్వాధీనం చేసుకోని, నిందితులపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సర తయారీ చేసిన అమ్మిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అలీ బేగ్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ జాకీర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులు ఉచిత డిఎస్సీ కోచింగ్

అనంతపురం న్యూటౌన్, మే 7 ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతులైన అభ్యర్థుల కోసం ఉచిత మెగా డిఎస్సీ క్రాష్ కోర్సు శిక్షణను విజయవాడలో నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు బి.వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా దృష్టిలోపం, వినికిడి లోపం, ఆర్థోపెడిక్ మొదలగు విభిన్న ప్రతిభావంతులైన, ఎస్‌జిటి టీచర్ పోస్టులకు అర్హత గల అభ్యర్థుల కోసం ఈ శిక్షణను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున వారు ఈ నెల 11 తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఇతర వివరాలకు సంబంధిత వెబ్‌సైట్‌లో చూడాలని ఆయన పేర్కొన్నారు.

## పది టాపర్ అంజిత్‌కుమార్‌కు మంత్రుల ప్రశంస



అంజిత్‌కుమార్‌ను అభినందిస్తున్న మంత్రులు

ఓబుళదేవరచెరువు, మే 7, ప్రభాతవార్త

పది పరీక్షా ఫలితాల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 570/600 మార్కుల సాధించి టాపర్‌గా నిలిచిన అంజిత్‌కుమార్‌ను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిలు ప్రశంశించారు. బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అభినంద సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పది, ఇంటర్ పరీక్షల్లో మొదటి పది ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమోంటో, ప్రశంసా పత్రం అందించి అభినందించారు. మంత్రులచే అభినందనలు అందుకున్న ఓడిసి హస్టల్ విద్యార్థి అంజిత్‌కుమార్‌కు సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి శివరంగప్రసాద్, సహాయ అధికారి రెడ్డిబాలాజీ, వసతిగృహ అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు.

## నాటుసారా తయారీ చేస్తే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా ఎక్సైజ్ అధికారి గోవిందు నాయక్



నాటుసారా తయారీ దారులను చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

కదిరి, మే 7 ప్రభాతవార్త

నాటుసారా తయారు చేసినా విక్రయించినా కఠిన చర్యలు తప్పవని సత్య సాయి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి గోవిందునాయక్ పేర్కొన్నారు. బుధ వారం స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా గత నెల రోజులుగా నాటుసారా కేంద్రాలు ఏర్పాటు చేసుకుని పోలీసుల కళ్లు కప్పి తప్పించుకు తిరుగుతున్న నలుగురిని ఎక్సైజ్ ఎస్సై శ్రీధర్ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించిన వివరాలను గోవిందునాయక్ వెల్లడించారు. కదిరి రూరల్ మండ లంలో మరువ తాండాకు చెందిన జయరామ్‌నాయక్, రెడ్డప్ప నాయక్, రవి నాయక్, అశోక్‌నాయక్‌లు నాటుసారా తయారు చేస్తూ విక్రయిస్తున్నారన్నారు. వీరు గత నెల రోజులుగా తప్పించుకు తిరుగుతున్నారని వీరిని పట్టుకునేందుకు ఎస్సై శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీంను ఏ ర్పాటు చేసి అరెస్టు చేసి స్థానిక న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చినట్లు గోవిందునాయక్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిత్యం నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2.0 కార్య క్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. నింధితులను అరెస్టు చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన ఎక్సైజ్ ఎస్ఐ శ్రీధర్‌కు, సిబ్బందికి గోవింద్‌నాయక్ అభినందించారు.

## వేసవిలో లోతు దుక్కులు బహుళ ప్రయోజనాలు

నంబులపూలకుంట, మే 7 ప్రభాతవార్త



ఏఓ లోకేశ్వర్‌రెడ్డి

ఈ వేసవిలో తొలకరి వర్షాలు పడిన వెంటనే లేదా ఐదు లేదా ఏడు రెక్కలు బాతు కాళ్ళ నాగలితో గాని లోతు దుక్కులు చేసినట్లయితే వేసవిలో కురిసిన వర్షపు నీరు అంతా భూములోకి ఇంకి పోతుంది. అంతేకాకుండా మొండి జాతి కలుపు మొక్కలైన తుంగ, గరిక వేర్లు, దుంపలు ఎండ వేడిమికి గురై చనిపోతాయని ఏఓ లోకేశ్వర్‌రెడడ్డి తెలిపారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అంతేకాకుండా తెగుళ్లు, చీడ పీడలు నివారించవచ్చునని. చిజిల్ నాగలితో పొలంలో ప్రతి రెండు మీటర్లకు సుమారు రెండు అడుగుల లోతు వరకు లోతు దుక్కి వాలుకు అడ్డంగా దున్నుకుంటే భూమి లోపలి గట్టి పొర పగిలి, వర్షపు నీరు ఎక్కువగా నిలువ చేసుకోవచ్చు. ఒకవేళ వాలుకు అడ్డంగా కాకుండా వాలుకు అనుకూలంగా దున్నితే సాళ్ల వెంట వర్షపు నీరు పరిగెత్తి సారవంతమైన మట్టి అంతా వరవడికి గురిచేసి భూమిని నిస్సారంగా తయారుచేస్తుంది. కనుక లోతు దుక్కుల వలన నేలలోని నీరు ఇంకని పొరలు తొలగిపోయి, నీరు ఇంకే గుణం పెరుగుతుంది. దీనివలన భూమిపై పడిన ప్రతి వర్షపు నీటి బిందువు అక్కడిక్కడే ఇంకి నీరు పరి రక్షింపబడుతుంది. తద్వారా నేల కోతను కూడా నివారి స్తుంది. అంతేకాకుండా వర్షధార పంటలు వివిధ కీలక దశల్లో బెట్టకు గురైనప్పుడు పంట వేర్లు లోతుగా పోవడం వలన నేల లోపలి పొరల్లోని తేమను, పోషకాలను గ్రహించి బెట్టను తట్టుకునే శక్తిని చేకూరుస్తుందని సూచించారు.

## కార్మికులకు నూరు రోజులు పనిదినాలు కల్పించాలంటూ డీవైఎఫ్ డిమాండ్




తాలూకా పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న డీవైఎఫ్ఐ కార్యకర్తలు

బళ్లారి, మే07, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉద్యోగఖాత్రి (నరేగా) యోజన కింద ఫారం-6 సమర్పించిన కూలీ కార్మికుల కుటుంబాలకు నూరు రోజులు పని దినాలు రెగ్యులర్‌గా కల్పించాలని, వారం రోజుల వాటా పద్ధతిని తొలగించాలని, ఐదు సంవత్సరాలుగా చెల్లించని బకాయి డబ్బు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ కార్యకర్తలు తాలూకా పంచాయతీ కార్యాలయంలో ప్రతిఘటన చేపట్టారు.

ఈ సందర్భంలో తాలూకా పంచాయతీ కార్యనిర్వాహక అధికారికి రాసిన వినతి పత్రాన్ని డీవైఎఫ్ఐ జిల్లాధ్యక్షుడు యు.ఎర్రిస్వామి, పదాధికారులు టి.పి. కార్యాలయం అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. బళ్లారి తాలూకాలో వివిధ గ్రామ పంచాయతీల్లో నరేగా యోజన కింద ఇప్పటికే అనేక గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించినట్లు, కొన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులు కూలీ కార్మికులకు ఇవ్వకుండా అలక్ష్యం చూపడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కూలీ కార్మికులు ఫారం-6 అందజేసి కూలీ పనులు కల్పించాలని అడుగగా, పంచాయతీ అభివృద్ధి అధికారులు మీరిచ్చిన అర్జీ ఇంకా క్యూలో ఉన్నదని, మీవంతు రాలేదని బాధ్యతారాహిత్యంగా సమాధానమిస్తున్నారని ఆరోపించారు. కేవలం ఏడు రోజుల పని దినాల కూలీతో నిరుపేద కుటుంబాలు జీవనం సాగించలేక బెంగళూరు, హైదరాబాద్, గోవాలాంటి నగరాలకు ఉపాధి వెతుక్కుంటూ వలస పోతున్నారని, దీనిని గమనించి తక్షణమే నరేగా యోజన కింద ఫారం-6 దరఖాస్తులు పెట్టుకున్న ప్రతి కుటుంబానికి నూరు రోజుల పనిదినాలు తప్పనిసరిగా కల్పించాలని చెప్పారు.

ఈ సందర్భంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యదు బైలా హనుమప్ప, జిల్లా కోశాధికారి బి.పి.నవీన్, జి.ఎన్.ఎర్రిస్వామి, ఎ.తిప్పేరుద్ర, కారేకల్ దొడ్డబసప్ప, గోటూరు భాస్కర్, బసవ తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 07-05-2025 PM 10:38 Page 1



## ఘనంగా ముత్యాలమ్మ జాతర

రామగిరి, మే 7 ప్రభాతవార్త



ఊరేగింపుగా తీసుకెళ్తున్న ముత్యాలమ్మ దేవత

రామగిరిలో ముత్యాలమ్మ అమ్మవారి జాతరను బుధవారం ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ముత్యాలమ్మ అమ్మవారిని రామగిరి ఆడపడుగా కొలుస్తారు. ప్రతి ఏడాది అమ్మవారిని గ్రామానికి తీసుకువచ్చి నర్రా కుటుంబానికి చెందిన వారు వడి బియ్యం ఇచ్చి సాగనంపుతారు. మంగళవారం సాయంత్రం అమ్మవారిని ఊరేగింపుగా గ్రామానికి తీసుకువచ్చారు. బుధవారం గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి వద్ద అమ్మవారికి పూజలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి జాతరకు బంధువులు, కొత్తవారితో కిటకిటలాడింది.

## చమన్ సాబ్‌కు ఘన నివాళి

రామగిరి, మే 7 ప్రభాతవార్త




చమన్‌సాబ్ సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రాయలసీమ రారాజు సీమాంధ్ర సింహం పేదల పాలిట దైవం బీసీల సింహం బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి దివంగత నేత కీర్తిశేషులు చమన్ సాబ్ 7 వ వర్ధంతి రామగిరి మండలం ఆర్.కొత్తపల్లిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, చమన్ సాబ్ కుమారుడు టీడీపీ యువనాయకుడు డాక్టర్ ఉమర్ ముక్తార్, చమన్ సాబ్ సతీమణి రామగిరి మాజీ ఎంపీపీ రమీజా బేగం, కుటుంబ సభ్యులు కార్యకర్తలు అభిమానులు భారీగా హాజరై నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉమర్ మాట్లాడుతూ.. నాన్నని నేను చూస్తూ పెరగలేదు ఆయన గురించి చెప్పేది వింటూ పెరిగాను ఆయనకి చెడ్డపేరు తీసుకురాకుండా ఆయన ఆశయ సాధంకోసం కృషి చేస్తాం అన్నారు. డాక్టర్‌గా ఉంటూ అలాగే టీడీపీ పార్టీకి కార్యకర్తలకి అండగా ఉంటూ ఆయన చేసిన సేవ కార్యక్రమాలను ముందుకి తీసుకెళ్తూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటా అని తెలియజేశారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. చమన్ సాబ్ మా నాన్న కంటే అలాగే ఉమర్‌తో కంటే కూడా మాతోనే ఎక్కువ సమయం గడపడం ఎంత అదృష్టంగా భావిస్తున్నా అన్నారు చమన్ సాబ్ గారు లేని లోటు ఉమర్ తీరుస్తున్నాడు అన్నారు ఎప్పటికి ఉమర్ వెంటే ఉంటాం చమన్ సాబ్ గారి ఆశయాలు కొనసాగిస్తాం అని తెలిపారు.

## ఘనంగా వాసవి జయంతి ఉత్సవాలు

### భారత్‌కు విజయం చేకూరాలని వాసవి మాతకు అభిషేకం

అమరాపురం మే7 ప్రభాతవార్త



అమ్మవారికి విశేష పూజలు దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలో వెలసిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయము నందు బుధవారం వాసవి జయంతి వేడుకలను వైభవంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశానికి విజయం చేకూరాలని అమ్మవారికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సంకల్పంగా ప్రతి ఒక్క ఆర్యవైశ్య భక్తులు మొక్కుబడిగా అభిషేకం, అర్చనలు, విశేష పూజా కార్యక్రమాలను వాసవిజయంతి సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బసవన్న దేవాలయం నుండి వాసవి అమ్మవారి కలశములను తిరువీది ఉత్సవముగా ఆలయ ప్రవేశం చేపట్టారు. అదేవిధంగా సుప్రభాత సేవ గోమాత పూజ అమ్మవారికి పంచామృత అభిషేకం తిరువీధి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. వాసవి భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా, ఎం. బి. అశోక్ కుమార్, ట్రెజరర్ బాలాజీ, వినుథ్, వాదిరాజు, శ్రీధర్ , రాజు, రాము, మంజునాథ్, విజయ్, అజయ్, వేణు, సిద్దేశ్వర, లు మరియు ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు మరియు అర్చకులు నరసింహా భట్టాచార్యులు, హరీష్ బట్టచార్యులు పాల్గొన్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న వైకాపా నాయకులు



వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

అమరాపురం మే 7 ప్రభాతవార్త

మండలపరిధిలో కెంకెర గ్రామంనందు అమరాపురం ఎంపీపీ ఈరన్నసోదరుడు ఓబులేష్, రాజేశ్వరి లవివాహ వేడుకల్లో వైకాపా నియోజకవర్గ సమన్వయకర్తఈరలక్కప్ప, వైకాపా జిల్లా కార్యదర్శి జి.బి. శివకుమార్ ఆనంద రంగారెడ్డిలు బుధవారం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ,నియోజకవర్గ వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, సర్పంచ్ గోవిందప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురుమూర్తి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, వైకాపా నాయకులు బీడీ మూర్తి, రంగనాథ్, ఉదుగూరురాజు, గంగాధరప్ప తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అధికారులు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన ప్రముఖులకు ఎంపీపీ ఈరన్న ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## విద్యార్థులు ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

వజ్రకరూరు మే 7 ప్రభాతవార్త



శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ 2 తిమ్మప్ప

పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ తరగతు లను వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలోని కొనకొండ్ల గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. శిక్షణ తరగతులపై విద్యార్థులతో ముచ్చటించారు. ఉపాధ్యాయులు బోధన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులచే విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలిపారు. గతంలో చేసిన పొరపాట్లను కాకుండా ఏకాగ్రతతో చదివి ఈనెల 19న జరిగే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలలో బాగా వ్రాసి మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఆంగ్ల బోధకుడు. తుకారం రాజు పాల్గొన్నారు

## ఆర్టీసీ డిపో ఆవరణంలో ఖాళీ స్థలముల టెండర్లకు వ్యాపార వర్గాలకు ఆహ్వానం

ధర్మవరం రూరల్ మే 7 ప్రభాతవార్త



వ్యాపార వర్గాలకు ధరల పట్టి తెలుపుతున్న డిపో మేనేజర్ సత్యనారాయణ

ధర్మవరం ఆర్టీసీ డిపో ఆవరణంలో ఖాళీ స్థలముల టెండర్లకు వ్యాపారస్తులకు ఆహ్వానిస్తున్నామని డిపో మేనేజర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఆర్టీసీ డిపో ఆవరణంలో 1.బేకరీ స్వీట్స్ మరియు కూల్ డ్రింక్స్ మరియు ఫ్రూట్ జ్యూస్ మరియు లస్సి 2.గోడౌన్3.ఇంటర్నెట్‌జిరాక్స్, మొబైల్స్ 4. గోడౌన్5. మిల్లెట్స్ మరియు కూల్‌డ్రింక్ లాంటి వ్యాపారాలను నడుపుకోవచ్చు నని వ్యాపార వర్గాలకు తెలియజేయడం జరిగింది. ఇందుకు టెండర్ దరఖాస్తుకు 101000/ రూపాయల నుండి 10000/, 20000/,32000/( ఆయా షాపులను బట్టిధర ) చెల్లించవలసి ఉంటుందని తెలిపారు ఆసక్తి గలవారు ఈనెల 06 తేదీ నుండి 16వ తేదీ వరకు డిపో మేనేజర్ కార్యాలయం ధర్మవరం నందు ఉదయం 10:30 నుండి సాయంత్రం 05 గంటల లోపల ( ఆఫీస్ పని దినములలో)రూ,, 885 లు చెల్లించి టెండర్ పారమును పొందవచ్చునని ఈ నెల 17న జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయము పుట్టపర్తి నందు ఉదయము 10:30 నిమిషముల నుండి మధ్యాహ్నాము 02 గంటల లోపున టెండర్ బాక్స్ నందు వేయవలసి ఉంటుంది మరియు మధ్యాహ్నాము 03 గంటల నుండి టెండర్లు తెరవబడునని తెలిపారు. ఈ టెండర్ కాలము 05 సంవత్సరాలు వరకు గడువు ఉంటుందని ఆసక్తిగల వ్యాపార వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. మరిన్ని పూర్తి వివరాల కోసం ఈ క్రింది ఫోన్ నెంబర్లను 9959225859, 6303151302, 7382861410, 7382860501 సంప్రదించవచ్చును.

## గుత్తిలో ఘనంగా నైరుతి రెడ్డి జన్మదిన వేడుకలు

గుత్తి, మే 7 ప్రభాతవార్త



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో బుధవారం వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కుమార్తె నైరుతి రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరి జిరాక్స్ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కొత్తూరు లో ఉన్న స్వీట్ సేవియర్ అనాథ ఆశ్రమంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వారికి భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు వరద, రమణ, నరేష్, నాయకులు సివి రంగారెడ్డి, రమేష్ రెడ్డి, షఫీ, కిరణ్, మున్నా, మల్లికార్జున, నాగరాజు, మురళి, చంద్ర, ప్రసాద్, ఆది, శేఖర్, ఇమ్రాన్, దేవేంద్ర, అనూష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ఠాగూర్ జయంతి, అల్లూరి వర్ధంతి వేడుకలు

గుత్తి, మే 7 ప్రభాతవార్త





నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని పెన్షనర్ల కార్యాలయంలో బుధవారం కవి రవీంద్ర నాథ ఠాగూర్164 వ జయంతి మరియు అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అబుబకర్, కార్యదర్శి కుల్లాయి బాబు, రామ్మోహన్, లక్ష్మీనారాయణ రెడ్డి, చెన్నారెడ్డి, నారాయణశెట్టి, గోవిందప్ప, దేవదాసు పాల్గొన్నారు.

## వడ్డీ మాత్రమే కట్టించుకుని రెన్యువల్ చేసుకోవాలి

### - యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ను కోరిన ప్రజాసంఘాల నాయకులు - అందుకు అంగీకరించిన రీజనల్ మేనేజర్ సరోజ్ ఠాకూర్

బత్తలపల్లి మే 7 ప్రభాతవార్త



యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘాల నాయకులు

రైతులు తీసుకున్న పంట రుణాలకు యూనియన్ బ్యాంక్ లో వడ్డీ మాత్రమే కట్టించుకునే రెన్యువల్ చేసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరడంతో ఆ బ్యాంకు రీజినల్ మేనేజర్ సరోజ్ ఠాకూర్ అంగీకరించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. బుధవా రం బ్యాంకు పరిధిలోని పలు గ్రామాల రైతులు పంట రుణాలు రెన్యువల్ చేయాలని బ్యాంకుకు వెళ్ళగా అక్కడ అసలు వడ్డీ కలిపి కట్టిన తర్వాతనే రెన్యువల్ చేసుకోవాలని లేదంటే పావలా వడ్డీ రాదని బ్యాంక్ అధికారులు నోటీసు వేశారు. ఇది గమనించిన ప్రజాసంఘాల నాయకులు రైతులతో కలిసి బ్యాంకు చేరుకొని రీజినల్ మేనేజర్ తో ఫోన్లో సంప్రదించారు. దీంతో ఆయన బత్తలపల్లి బ్యాంకుకు చేరుకుని ప్రజా సంఘాల నాయకులు, రైతులతో మాట్లాడారు. రైతుల అభ్యర్థనను విన్న రీజినల్ మేనేజర్ వడ్డీ మాత్రమే చెల్లించి రెన్యువల్ చేసుకోమని, పావులా వడ్డీ సైతం వర్తించేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా ఒక అభ్యర్థనను రాసి ఇవ్వాలని కోరడంతో రైతులంతా కలిసి వడ్డీ మాత్రమే కట్టించుకోవాలని, పావలా వడ్డీ వర్తింప చేయాలంటూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ స్కేల్ టు స్కేల్ మేనేజర్ రఘునందన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సాకే లక్ష్మన్న, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణ, మాల్యవంతం బాలకృష్ణలతో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేసుకుంటేనే మంచి దిగుబడులు

అగళి, మే 7 ప్రభాతవార్త



భూసార పరీక్షల గురించి దళితులకు వివరిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో అధికారులు రైతుల నుంచి మట్టి నమూనాను సేకరిస్తున్నారు. భూసార పరీక్షలు చేసుకుంటేనే మంచి దిగుబడులు వస్తాయని, భూసార పరీక్షలు చేసుకోవాలని ఏఓ రైతులకు సూచించారు. రైతు పొలాల్లో ఎలాంటి మట్టి ఉంటుంది, మట్టి నమూనా వివరాలను తీసుకోవాలన్నారు. భూసార పరీక్ష అనంతరం రైతుల పొలాల్లో భూసారం ఎంత వరకు ఉంది, ఏ విధమైన నీరు వాడాలి తదితర విషయాలను తెలియజేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఎలా సాధించాలో ఏఓ శేఖర్‌నాయక్ రైతులకు వివరించారు.

## ఆపరేషన్ సింధూర విజయంపై హర్షం

అగళి, మే 7 ప్రభాతవార్త

పహల్గాం దాడిలో 26 మంది అమాయకపు పర్యటకులను ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్చి చంపిన విషయం తెలిసిందే. పాకిస్తాన్ పెంచి పోషించిన ఉగ్రమూకలు జేషేమహ్మద్, లష్కరే తోయిబా లాంటి ఉగ్రవాదులను పాకిస్తాన్ పెంచి పోషించి మన దేశ పౌరులపై ఉసిగొలిపి 26 మందిని చంపింది. ప్రతికారం తీర్చుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రధాని మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం శాఖ మంత్రి అమిత్‌షా, రక్షణ సలహాదారు అజిద్ దోవల్, త్రివిధ దళాల ఆర్మీలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అర్ధరాత్రి ఆపరేషన్ సింధూర పేరుతో పాకిస్తాన్ పరిసరాల్లోని 9 ఉగ్ర స్తావరాలపై భారత సాన్యం రాఫెల్ విమానాలతో దాడి చేయడం, దాదాపు 100 మంది ఉగ్రవాదులు చనిపోవడంతో పెహల్గాన్ ఉగ్రదాడికి భారత ప్రభుత్వం ప్రతికారం తీర్చుకున్నందున ప్రతి భారతీయునిలో సంతోష క్షణాలు విరిశాయి. సైనికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## తహశీల్దారు కార్యాలయంలో ప్రైవేట్ సర్వేయర్ పెత్తనం

### లైసెన్సు గడువు ముగిసినా సర్వేలు చేస్తున్న సర్వేయర్ అతను చెప్పిందే వేదం అన్నట్లు వ్యవహరిస్తున్న అధికారులు

గుడిబండ మే 7 ప్రభాతవార్త

మండల తహశీల్దారు కార్యాలయంలో ఓ ప్రైవేట్ సర్వయర్ లైసెన్సు గడువు ముగిసి ఏళ్ళు గడిచినా రైతుల పొలాల్లో ఏకపక్షంగా సర్వేలు నిర్వహిస్తూ రైతుల వద్ద నుండి వేలు, లక్షల్లో వసూళ్ల చేసినట్లు మండల వ్యాప్తంగా బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2019 వ సంవత్సరంలో సర్వేయర్ లైసెన్సు గడువు ముగిసినా ఇప్పటివరకూ రెన్యూవల్ చేసుకోకుండా కార్యాలయంలో తిష్ట వేసి రెగ్యులర్ సర్వేయర్ గా చెలామణి అవుతున్నారు. ఈ విషయం తహశీల్దారు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మండల అధికారులకు తెలిసినా ప్రైవేటు సర్వేయర్ కు ప్రాధాన్యత కల్పించడం పట్ల ప్రజలు విస్తుపోతున్నారు. రైతులు ప్రైవేటు సర్వేయర్ పై ఫిర్యాదులు చేసినా మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, డిప్యూటీ తహశీల్దారులు చూసిచూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారన్నది ఎవరికీ అంతు పట్టని విషయం. అలాగే ఒకరిద్దరు విఆర్‌ఓలు, సర్వేయర్‌లు అతనికి సహకరిస్తున్నట్లు సమాచారం. ప్రతి సచివాలయంలోనూ ప్రభుత్వ సర్వేయర్‌లు అందుబాటులో ఉన్నా కూడా వారిని కాదని సంబంధం లేని వ్యక్తితో భూములు సర్వేలు నిర్వహిస్తుండడం, ఏకపక్షంగా సబ్ డివిజన్లు చేయిస్తుండటం గమనార్హం.గతంలో అనధికార సర్వేయర్ పై రైతులు ఫిర్యాదు చేయడంతో ప్రైవేటు సర్వేయర్ కు నోటీసులు కూడా జారీ చేసారు.అయినా కూడా ప్రైవేటు సర్వేయర్ తీరు మారకపోవడం చూసి అతనికి కార్యాలయంలో మండల అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తోంది.మరి ఈ విషయం పై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.ఈ విషయం మండల సర్వేయర్ ను వివరణ కోరగా 2019 వ సంవత్సరంలోనే అతని లైసెన్సు గడువు ముగిసిందని తహశీల్దారు కార్యాలయంలో అతనికి ఉన్న పరిచయాలతో కార్యాలయానికి వస్తున్నాడని దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సమ్మర్ క్యాంప్ తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ

కనగానపల్లి మే 7 ప్రభాతవార్త



విద్యార్థులతో మాట్లాడుతున్న గ్రంథాలయ కార్యదర్శి రమ

మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో బుధవారం "వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాల"లో భాగంగా గ్రంథాలయంలో మండల గ్రంథాలయ అధికారి డి. గోవిందు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ విచ్చేసి సమ్మర్ క్యాంపుకు హాజరైన విద్యార్థిని విద్యార్థులను వారు చదివిన పుస్తకము గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ 40రోజుల కార్యక్రమం పెట్టడానికి ముఖ్య ఉద్దేశం గ్రంథాలయనికి రోజురావాలని మరియు మీకు పుస్తకాల పై మక్కువ పెంచుకోవాలని, ఏదైనా ఒకపని 40రోజులపాటుచేస్తే అదిఅలవాటుగా మారుతుందని తెలియజేసారు. అలాగే ఈరోజు లాగే ప్రతిరోజుకూడా ఇక్కడ పుస్తకాలు చదవడం, కథలుచెప్పడం, మాథ్స్ క్లాస్, ఆటలు ఇలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేసారు. అలాగే యోగా గురువు సుబ్బరాయుడు మాట్లాడుతూ తాను గ్రంథాలయంలో చదవడం వల్లనే ఇప్పుడు సొంతంగా పుస్తకములు,కవితలు రాయగలుగుతున్న అని తెలియజేసారు. కాబట్టే బాల్యం నుంచే మీ మెదడుకు పదును పెట్టాలని అందుకు ఉన్న ఏకైక సాధనం గ్రంథాలయం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నరేష్, మురళి, విద్యార్థిని విద్యార్థులు 30మందిపాల్గొన్నారు.

## ఈనెల 10న ఉచిత కంటి గుండె వైద్య శిబిరం

వజ్రకరూరు మే 7 ప్రభాతవార్త



వజ్రకరూరు గ్రామ సర్పంచ్ మోనాలిసా

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈ నెల 10 న గ్రామ సర్పంచి మోనాలిసా ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో కర్నూలుకు చెందిన శాంతిరాం కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి గుండె వైద్య శిబిరం ను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. చికిత్స నిమిత్తం వైద్య శిబిరం కు హాజరయ్యేవారు హెల్త్ కార్డు, ఆరోగ్యశ్రీ, ఆధార్ కార్డులను వెంట తీసుకురావాలని సూచించారు. ఆపరేషన్ కు ఎంపికైన వారిని శిబిరం నిర్వహించిన రోజునే కర్నూలుకు తీసుకువెళ్లనున్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల వారు శిబిరానికి హాజరవచ్చని తెలిపారు.

## సమయ పాలన పాటించి విధులు సక్రమంగా నిర్వర్తించాలి

### -జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి

### -చిన్నముష్టూరు ఆరోగ్య ఉప కేంద్ర, ఉరవకొండలో సచివాలయం తనిఖీ

ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త



చిన్నముష్టూరు ఆరోగ్య ఉప కేంద్రంలో రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి



ఉరవకొండ సచివాలయం-1లో ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి

ఆరోగ్య సిబ్బంది సమయ పాలన పాటించి విధులను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఈ.బి. దేవి ఆదేశించారు. రాకెట్ల పీహెచ్‌సీ పరిధిలోగల మండ ల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని, ఉర వకొండ సీహెచ్‌సీ పీపీ యూనిట్ పరిధిలోగల పట్టణం లోని 1వ సచివాల యంలో బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని, రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వివిధ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు వివరించి విధులకు అంకితభావంతో నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో వెంట డిప్యూటీ డెమో త్యాగరాజు, రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని, ఉరవకొండ సీహెచ్‌సీ పీపీ యూనిట్ వైద్యురాలు డాక్టర్ వినీత, ఏఎన్‌ఎం హేమలత, హెల్త్ అసిస్టెంట్ రఘునాథ్, సూపర్‌వైజర్ శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ ప్రదర్శన

### -జయహో భారత్..జయహో జవాన్ అంటూ నినాదాలు



ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ఉరవకొండలో బుధవారం రాత్రి వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జరిగిన సంఘీభావ ప్రదర్శన

ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త

జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతికారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత సైన్యం పాక్, పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడి చేసి ధ్వంసం చేయడానికి మద్దతుగా బుధవారం సాయంత్రం ఉరవకొండ పట్టణంలో వైఎస్సార్‌సీపీ ప్రదర్శన నిర్వహించింది. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలవద్ద నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు జయహో భారత్..జయహో జవాన్ మేమంతా మీవెంటే అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన రోడ్డు గుండా క్లాక్‌టవర్ కూడళి వరకు ప్రదర్శన



జయహో భారత్ అంటూ నినదిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాదం అంతం కోసం కేంద్రం తీసుకునే ప్రతి చర్యకు ప్రజలందరూ సంపూర్ణ మద్దతునిస్తున్నారని తెలిపారు. దేశ పౌరుల రక్షణకోసం పాకిస్తాన్‌లోని 9 ఉగ్ర స్థావరాలను సైన్యం రాత్రికి రాత్రే ధ్వంసం చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, ఎం.బసవరాజు, మూలగిరిపల్లి ఓబన్న, ఎస్.తిప్పయ్య, జోగి వెంకటేష్, కొడికి గోవిందు, సోమా శేఖర్, వడ్డే ఆంజినేయులు, పచ్చి రవి, బి.ఆసీఫ్, బూదగవి ధనుంజయ, అంగదాల అంజి, జోగి భీమన్న, బి.మల్లికార్జున, మైనుద్దీన్, ఎర్రిస్వామి, నాగప్ప, చిన్నభీమా, కాంగ్రెస్ నాయకులు అబ్బాస్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తలపల్లి లో మాక్ డ్రిల్ నిర్వహించిన అధికారులు

బత్తలపల్లి, మే 7 ప్రభాతవార్త



మాక్ డ్రిల్లులో పాల్గొన్న అధికారులు

భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధ వాతావరణంలో జనాలు ఎక్కువగా రద్దీ ఉండే ప్రదేశంలో తీసుకోవలసిన




మాక్‌డ్రిల్లులో సిపిఆర్ నిర్వహిస్తున్న దృశ్యం

జాగ్రత్తలపై అధికారులు మాక్‌డ్రిల్ నిర్వహించారు.బుధవారం పోలీస్ సిబ్బంది, ఫైర్‌సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ధర్మవరం ఆర్డీవో మహేష్ ఆధ్వర్యంలో బత్తలపల్లి ఆర్‌డిటి హాస్పిటల్‌లో మాక్‌డ్రిల్ల్ నిర్వహించడమైంది. ఈ సందర్భంగా మనంవుండే రద్దీ ప్రదేశంలో మన పై శత్రువులు బాంబుల దాడి చేసినప్పుడు మనకు మనం ఎలారక్షించుకోవాలని, సురక్షితప్రాంతానికి ఎలా తరలించాలి, క్షతగాత్రులను ఎలారక్షించాలి, అగ్నిప్రమాదం సంభవించినప్పుడు మంటలను ఎలా అర్పాలి, కొనఊపిరితో ఉన్నప్పుడు సిపిఆర్ చేసి మనిషి ప్రాణం ఏ విధంగా రక్షించవచ్చునో మాక్ డ్రిల్ డెమో ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, ధర్మవరం రూరల్ సిఐ ప్రభాకర్,స్వర్ణలత, ఆర్పీఎస్సై గోవింద్, ఆర్‌డిటి మెడికల్ డైరెక్టర్ ప్రవీణ్, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆర్‌డిటి సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి రేషన్ కార్డ్ దరఖాస్తులు ప్రారంభం తహసిల్దార్ లక్ష్మీనరసింహం

అమరాపురం మే 7 ప్రభాతవార్త




తహశీల్దార్ లక్ష్మీనరసింహం

మండలంలో రేషన్ కార్డులకు దరఖాస్తులను స్వీకరించడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తహసిల్దార్ లక్ష్మీనరసింహం పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు కుటుంబ సభ్యుల చేరిక ,తీసివేత,, చిరునామా మార్పులు, ఆధార్ కార్డులు నమోదు ఆధార్ సీడింగ్ దిద్దుబాటు తదితర కార్యక్రమాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సంబంధిత గ్రామ వార్డు సచివాలయాల్లో ఈ సేవలను అందుబాటులో ఉన్నట్లు తహసిల్దార్ పేర్కొన్నారు.

# గుత్తి ఆర్ఎస్ లో ఘనంగా విలేకరి సునీల్ వివాహ వేడుకలు

గుత్తి, మే 7 ప్రభాతవార్త



వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మధు పాల్గొన్న దృశ్యం

గుత్తి ఆర్ఎస్ లోని ఆర్ .కె ఫంక్షన్ హాల్ లో బుధవారం విలేకరి కె ఎస్ కె సునీల్ వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా, మున్సిపల్ చైర్మన్ వన్నూరుబీ, వైస్ చైర్మన్ వరలక్ష్మి యాదవ్, ఎంపీపీ విశాలాక్షి, కాంగ్రెస్ మాజీ కన్వీనర్ వలి సాబ్, తదితరులు వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టులు అబ్దుల్ సుభాన్, గోవిందరాజులు, అయూబ్ భాష,చాంద్, నరేష్, నాగరాజు, ఆనంద్, రఫీ, తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



వాసవి మాత మూలవిరాట్టు

గుత్తి, మే 7 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో బుధవారం శ్రీవాసవి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి ఆలయ ప్రధాన అర్చకులు వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు గావించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మాకం శ్రీకాంత్, కిషోర్, మహిళా మండలి నాయకులు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు

బత్తలపల్లి,మే 7 ప్రభాతవార్త



అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళుల ర్పించారు. బుధవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరసింహానాయుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జాతికి అల్లూరి చేసిన సేవలను కొనియాడారు.అల్లూరి స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాసులు,ఈఓఆర్డి క్రిష్టప్ప,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాయి కృష్ణ కంప్యూటర్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం

అమరాపురం మే 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో సాయి కృష్ణ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ కేంద్రాన్ని బుధవారం నిర్వాహకులు మద్దనకుంట మంజునాథ్,అమరాపురం ఈరన్నలు ప్రారంభోత్సవం చేశారు. వేద పండితుల చేత విశేష పూజలు అనంతరం కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించడానికి వేసవి ప్రత్యేక తరగతులను వివిధ కోర్సుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తల్లితండ్రులు లేని అనాధ విద్యార్థులకు మరియు నిరుపేద విద్యార్థులకు రాయితీతో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్ల తెలిపారు. ప్రస్తుతం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆర్ఎంసి డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ బికాం, బిఎ, మరియు దూరవిద్య ద్వారా డిగ్రీ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ మద్దనకుంట మంజునాథ్ తెలిపారు.

# ఘనంగా వాసవి జయంతి వేడుకలు

అగళి, మే 7 ప్రభాతవార్త



జయంతి వేడుకల్లో పాల్గొన్న మహిళా భక్తులు

బుధవారం మండల కేంద్రమైన అగళిలో వాసవి జయంతి వేడుకలను ఆర్య వైశ్య సంఘం సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునుంచే వాసవి మాత మూల విరాట్‌కు వివిధ అభిషేకాలు చేశారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. వాసవి మాతను వివిధ రకాల పూలతో అలంకరించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. మహిళా భక్తులు దేవికి చలువ పిండితో గన్నేరు పూలతో అలంకరించి హారతులను పట్టారు. అనంతరం వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని రథంపై అలంకరించి ఊరేగించారు. భక్తులు వాసవి మాతకు పూజలు చేయించి ఆశీర్వాదం పొందారు. ఆర్య వైశ్య సంఘ సభ్యులు, ఆర్యవైశ్య మహిళా సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఆర్డిటీకి అండగా అందరం నిలబడదాం

## మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, మే 7 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి పాటుపడుతున్న ఆర్డిటి సంస్థకు అందరూ అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని, ఇందుకు అన్ని వర్గాల ప్రజలు నడుము కట్టాలని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం బత్తలపల్లి ఆర్ డి టి ఫాదర్ ఘాట్ సన్నిధిలో సేవ్ ఆర్డిటి కార్యక్రమంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపూర్ జిల్లా అనే కాకుండా అనేక జిల్లాలలో పేద బడుగు బలహీన వర్గాల కోసం సంస్థను స్థాపించి అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభివృద్ధికి పాటుపడుతున్న సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్ఏ సేవలు నిలిపివేయడం దురదృష్టకర మన్నారు. ఎఫ్‌సిఆర్ఏ నిధులు నిండిపోవడం ద్వారా సంస్థ చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయన్నారు. పేద పిల్లల విద్యతో పాటు వైద్య సేవలు సైతం మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఇప్పటికే పలు ప్రజా సంఘాల నిరసనలు వ్యక్తం చేస్తున్నాయని, ప్రజా ప్రతినిధులు సైతం ఇందుకు స్పందించాల్సిన అవసరం వచ్చిందన్నారు. ప్రజా ప్రతినిధులు ముందుకు వస్తేనే ఇటువంటి సమస్యలు పరిష్కారం అయ్యే వీలుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం దీనిపైన స్పందించి వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై చేపట్టిన సింధూర ఆపరేషన్‌లో పాల్గొన్న రక్షణ దళాలకు అభినందనలు తెలియజేశారు. అంతకుముందు ఆయన ఫాదర్ ఫెర్రకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేకు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంగల్రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ జయరాం రెడ్డి, యోగానంద చారి, కోటి సురేష్, కోటి నరేష్, కరీం సాబ్, రాంభూపాల్ రెడ్డి, ఈడిగ కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడికు అరికట్టాలి

## - ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్‌నాయక్

ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త



ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు

కార్పొరేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమంగా నిర్వహిస్తున్న అడ్మిషన్ల, ఫీజుల దోపిడిను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్‌నాయక్ కోరారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన ఫెడరేషన్ ఇతర నాయకులతో కలిసి ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్‌కు ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వెంకట్‌నాయక్ మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే 2025-26 సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. వివిధ కోర్సుల పేరిట వేలాది నుండి లక్షలాది రూపాయలు వరకు ఫీజులు వసూళు చేస్తున్నారని పేద బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వాపోయారు. అయితే విద్యాశాఖ అధికారులు సరైన రీతిలో స్పందించడంలేదని ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల ముందు శాంతియుతంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నియోజకవర్గ కోశాధికారి రాజు, పట్టణ నాయకులు వీరప్ప, మోహన్, నిరంజన్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ, ఉపాధి కార్యక్రమాలకు దరఖాస్తుల ఆహ్వానం

## - ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రఫ్ అలీ

ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రఫ్ అలీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీసీసీడీసీ) ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో చదువుకొని ఖాళీగా ఉంటున్న యువతీ యువకులకు 3 నెలలపాటు ఉచిత శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రఫ్ అలీ కోరారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ స్కిల్ హబ్ సెంటర్‌లో డొమెస్టిక్ డేటా ఎంట్రి ఆపరేటర్ కోర్సు (శిక్షణా కాలం 4 నెలలు), అసిస్టెంట్ సర్వేయర్ (శిక్షణా కాలం 3 నెలలు) కోర్సులలో శిక్షణ పొందడానికి 10వ తరగతి ఉత్తీర్ణులైనవారు అర్హులన్నారు. అభ్యర్థులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు మొబైల్ నంబర్లు 70138 00115, 89192 39378కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# డిఎం అండ్ హెచ్ఓ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

అగళి, మే 7 ప్రభాతవార్త



తనిఖీ చేస్తున్న డిఎం అండ్ హెచ్ఓ

అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ఓ ఫైరాజ్ బేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలను డాక్టర్ శివానందను అడిగి తెలుసుకున్నారు. మందుల సరఫరాగురించి ఆరాతీశారు. వేసవివేలల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్లకు, సిబ్బందికి తెలియజేశారు. ఆసుపత్రి ఆవరణాన్ని కలియతిరిగారు. వీరివెంటడిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ మంజుశ్రీ, డా.శివానంద, డాక్టర్ గాయత్రి, స్టాఫ్ నర్సులు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# ఆపరేష్ సింధూర విజయవంతంపై ర్యాలీ

కొత్తచెరువు, మే 07, ప్రభాతవార్త



నెహ్రూ సర్కిల్‌లో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెహల్గామ్ ఉగ్రదాడుల నేపథ్యంలో ప్రతీకార దాడులుగా భారత వాయు సేన విభాగం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పట్ల గ్రామ ప్రజలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బుధవారం సాయంత్రం భారత త్రివర్ణ పత్రాకాన్ని చేత బూని, భారత్‌మాతాకు జై, వందేమాతరం, ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేస్తూ నెహ్రూ సర్కిల్ నుండి ధర్మవరం, గోరంట్ల, బుక్కపట్నం, పెనుకొండ రహదారులలో పెద్ద ఎత్తు ర్యాలీ నిర్వహించారు. ఉగ్రశిబిరాలపై దాడులు చేసి ఉగ్రవాదులను అంతమొందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

# పీఎం "సూర్యఘర్" పథకంపై ప్రభుత్వ యంత్రాంగంతో సమావేశం...!

ధర్మవరం,మే 7(ప్రభాతవార్త)



అధికారులతోమాట్లాడుతున్న ఆర్డీఓ మహేశ్

పీఎం సూర్యఘర్ పథకంపై బుధవారం ఆర్డీఓకార్యాలయంలో ఆర్డీఓమహేశ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రాన్స్కో డీఈలు, బ్యాంక్ మేనేజర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పథకంలో గల పలు అంశాలు, ప్రభుత్వం ద్వారా కలిగే సదుపాయాలు, సబ్సీడీలు, సోలార్ ప్యానల్లు ఇంటి పైకప్పుపైన అమర్చడం వల్ల పర్యావరణంపై పడే కాలుష్యాన్ని తగ్గించడంలో మనపై బాధ్యత ఉంటుందని ఆర్డీఓ తెలిపారు. రాబోవు కాలంలో కేవలంగ్రీన్ ఎనర్జీ మాత్రమే వాడకంలో ఉండవచ్చున్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి వేడుకలు

గుడిబండ మే 7 ప్రభాతవార్త



అమ్మవారి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో బుధవారం శ్రీ కన్యకా పరమేశ్వరి వేడుకలను ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు కలశలను పురవీధుల గుండా ఊరేగించి అమ్మవారికి ప్రత్యేక పూలతో అలంకరించి కుంకుమార్చన, మహామంగళ హారతి, తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జయప్రకాష్,ఉపాధ్యక్షుడు కృష్ణన్న, కార్యదర్శి శ్రీధర్, యూత్ ప్రెసిడెంట్ రవి కుమార్,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు స్మశాన వాటికను కేటాయించండి

గుడిబండ మే 7 ప్రభాతవార్త



వినతి పత్రం అందిస్తున్న ఆర్యవైశ్యులు

మండలంలోని ఆర్యవైశ్యులకు స్మశాన వాటికను కేటాయించాలని కోరుతూ డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు స్మశాన వాటిక లేకపోవడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నామని కావున మండల కేంద్రంలో స్మశాన వాటికు స్థలం కేటాయించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జయప్రకాష్, ఉపాధ్యక్షుడు కృష్ణన్న, కార్యదర్శి శ్రీధర్, యూత్ ప్రెసిడెంట్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో అణిచివేయాలి

## భారత ప్రధానిని కోరిన ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

తాడిమర్రి మే 7(ప్రభాతవార్త)



మాజీ డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

ప్రపంచ దేశాలకు తలనొప్పిగా మారిన ఉగ్రవాదాన్ని కూకట్ వేళ్ళతో సహా పెకిలించివేయాలని ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెహల్గాం ఉగ్రదాడికి నిరసనగా భారత సైన్యం పాకిస్థాన్ కనుసన్నుల్లో ఉన్న ఉగ్రవాద శిబిరాలను ఆపరేషన్ "సింధూర్ " ద్వారా ధ్వంసం చేసి తగిన బుద్ధి చెప్పడం గర్వించదగ్గ విషయమని అందుకు సైన్యానికి దేశ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఉగ్రవాదులు భారతదేశం వైపు చూడాలంటే వెన్నులో వణుకు పుట్టే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చర్యలు చేపట్టాలని కోరారు. దేశ ప్రజల సంపూర్ణ మద్దతు కేంద్ర ప్రభుత్వానికి ఉందని ఇకపై వెనకడుగు వేయకుండా ఉగ్రవాదాన్ని తుడిచి పెట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

గుడిబండ మే 7 ప్రభాతవార్త



పట్టుబడిన మద్యంతో పోలీసులు

మండల పరిధి లోని దాసరపల్లి గ్రామానికి చెందిన సావిత్రమ్మ అనే మహిళ వద్ద నుండి మడకశిర ఎక్సైజ్ అధికారులు కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని దాసరపల్లి క్రాస్ వద్ద అదే గ్రామానికి చెందిన సావిత్రమ్మ వద్ద నుండి 56 కర్నాటక మద్యం పాకెట్లను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అలాగే రొళ్ళ మండలంలోని గోవిందాపురం క్రాస్ సమీపంలో కెపి తాండా గ్రామానికి చెందిన కరియన్న వద్ద నుండి 96 మద్యం పాకెట్లను,ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ దాడుల్లో మడకశిర ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్, పుట్టపర్తి ఈఎస్టిఎఫ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ , ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఓం సింహా, హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, భరత్, మల్లికార్జున తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కణేకల్లు ఎర్రగుంటలో వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవాలు....

కణేకల్లు, మే 07 ప్రభాతవార్త:



వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో పలు దృశ్యాలు.

కణేకల్లు మండల కేంద్రంలోని తారకరామ్ నగర్‌లో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నందు మరియు మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామం నందు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు గ్రామ ఉత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కణేకల్లు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నుండి ట్రాక్టర్ పై స్వామివారి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి పట్టణ ప్రధాన వీధుల గుండా బాణాసంచా పేలుస్తూ కోలాట భజనలతో ఊరేగింపు నిర్వహించారు. ఉదయాన్నే వివిధ అభిషేకాలు, హోమాలు తదితర పూజలు నిర్వహించినట్లు అర్చకులు బాగన్న తెలిపారు. అలాగే ఎర్రగుంట నందు శ్రీ వీరబ్రహ్మేంద్ర ఆరాధన ఉత్సవాలు భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామి వారిచే ఊరేగింపు నిర్వహించారు. వీరభద్రేశ్వర వేషాదారణతో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. తప్పట్లు, తాళాలు కోలాట భజనలతో అంగరంగ వైభవంగా ఆరాధన ఉత్సవాలు నిర్వహించినట్లు అర్చకులు విజయేంద్ర ఆచారి తెలిపారు.

# దేశ భద్రతపై ప్రజల్లో చైతన్యం

## హరీష్ నేతృత్వంలో బీజేపీ ర్యాలీ

## జై హింద్ నినాదాలతో ధర్మవరం వీధుల్లో దేశభక్తి పరవళ్లు...!



భారత ఆర్మీకి మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

ధర్మవరం మే 07(ప్రభాతవార్త)

ధర్మవరం పట్టణంలో బీజేపీ నాయకులు హరీష్ బాబు ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా దేశ భద్రత కోసం భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్‌ను ప్రజలకు వివరించి, దేశభక్తి భావాలను ప్రోత్సహించారు. ర్యాలీ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ, భారత సైన్యం సాహసోపేతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటింది. ఈ విజయాన్ని ప్రజలతో పంచుకోవడం మా బాధ్యత, అని అన్నారు. అలాగే, దేశ భద్రత కోసం ప్రతి పౌరుడు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, యువత, మహిళలు, వృద్ధులు సహా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ర్యాలీ సమయంలో జాతీయ జెండాలు పట్టుకుని జై హింద్, భారత్ మాతా కీ జై వంటి నినాదాలు చేశారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ ప్రజల్లో దేశభక్తి భావాలను రేకెత్తించింది. ర్యాలీ ముగింపు సందర్భంగా హరీష్ మాట్లాడుతూ, భారత సైన్యం సాహసోపేతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటింది. ఈ విజయాన్ని ప్రజలతో పంచుకోవడం మా బాధ్యత, అని అన్నారు. అలాగే, దేశ భద్రత కోసం ప్రతి పౌరుడు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ ద్వారా ధర్మవరం ప్రజలు దేశ భద్రతపై తమ మద్దతును వ్యక్తపరిచారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో దేశభక్తి భావాలను పెంపొందించేందుకు బీజేపీ కృషి చేస్తుందని హరీష్ తెలిపారు.

# టిప్పుసుల్తాన్ ఆర్గనైజేషన్‌చే నిరుపేదలకు తాగునీటి బ్యాగుల వితరణ

బళ్లారి, మే07, ప్రభాతవార్త;

ఆల్ ఇండియా హజరత్ టిప్పుసుల్తాన్ ఆర్గనైజేషన్, అస్మీ ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో నగరంలో వివిధ చోట్ల నిరుపేదలకు చల్లటి తాగునీటి బ్యాగులను వితరణ చేశారు. ఆల్ ఇండియా హజరత్ టిప్పుసుల్తాన్ ఆర్గనైజేషన్ సంస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్‌ఖలీమ్, వివిధ జనపర సంఘాల నాయకులు నగరంలో ఆయా చోట్ల వీధుల్లో నివసించే నిరుపేద ప్రజలకు, ఫుట్‌పాత్ వ్యాపారులకు ఎండదెబ్బకు అనారోగ్యంబారిన పడకుండా ఉండేలా ఎండతాపం నియంత్రించేరీతిలో చల్లటి నీటి బ్యాగుల్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బ్రిటీష్ వారిపై సమరానికి దిగిన మైసూరు పులి టిప్పుసుల్తాన్ వర్ధంతి సందర్భంగా నగరంలోని డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలితో నివాళులు అర్పించి తమ ఆర్గనైజేషన్ తరపున నీటి బ్యాగుల్ని పంపిణీ చేస్తామని చెప్పారు. గత అనేక సంవత్సరాలుగా తమ ఆర్గనైజేషన్‌చే సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్లు, మరిన్ని కార్యాలు, కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ సందర్భంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.బి.హాసీం, మహమ్మద్‌తోసిఫ్, కర్ణాటక రాష్ట్ర మానవబంధుత్వ వేదిక బళ్లారి జిల్లా సంచాలకుడు సంగనకల్ విజయ్‌కుమార్, కప్పగల్ ఓంకారప్ప, శంకర్ తదితర యువ నాయకులు పాల్గొన్నారు.

# గాలి జనార్ధన్‌రెడ్డికి జైలుశిక్ష విధింపుతో నా తల్లిదండ్రుల ఆత్మకు శాంతి

## - బళ్లారి జిల్లా మైనింగ్ వ్యాపారి టపాల్ గణేష్

బళ్లారి, మే07, ప్రభాతవార్త;



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టపాల్ గణేష్

ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డిని హైదరాబాద్ నాంపల్లి సీబీఐ కోర్టు దోషిగా ప్రకటించి ఏడు సంవత్సరాల జైలుశిక్ష విధించిన విషయం విధితమే. ఈ తీర్పు నేపథ్యంలో స్పందించిన ప్రముఖ ఫిర్యాదుదారుడు, సాక్షి టపాల్ గణేష్ ఇది తమ 19 సంవత్సరాల పోరాటానికి దక్కిన విజయమని తెలిపారు. గాలి జనార్ధన్‌రెడ్డికి శిక్ష విధించడంతో తన తల్లిదండ్రుల ఆత్మకు శాంతి లభించినట్లయ్యిందని చెప్పారు. సుధీర్ఘ పోరాటంతో న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో ఎట్టకేలకు తమకు న్యాయం లభించిందని టపాల్ గణేష్ భావోద్వేగంతో చెప్పారు. సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పు అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో పాల్గొన్న రాజకీయ నాయకులందరికీ ఒక గుణపాఠం అవుతుందన్నారు. అక్రమ మైనింగ్‌తో 2006లో తన తాత భూమిని కోల్పోయారని టపాల్ గణేష్ చెప్పారు. జనార్ధన్‌రెడ్డి మైనింగ్ పేరిట కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో 4000 హెక్టార్లకు పైగా భూమిని స్వాధీన పరుచుకున్నారన్నారు. 2006లో తాను సుప్రీంకోర్టులో కేసు నమోదు చేసినట్లు, 2009లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఓఎంసీ కంపెనీని మూసివేశారు. 2011లో సీబీఐ గాలి జనార్ధన్‌రెడ్డిని బళ్లారిలోని ఆయన నివాసంలో అరెస్టు చేసి, జైలుకు తీసుకెళ్లారన్నారు. ఇప్పుడు సీబీఐ కోర్టు తమకు ఎంతో ఉల్లాసం కలిగించిందని టపాల్ గణేష్ చెప్పారు. అధికారాన్ని దుర్వినియోగం చేసుకునే అందరికీ ఇదొక.... గుణపాఠమని చెప్పారు. సీబీఐ దాఖలల ప్రకారం 23 లక్షల టన్నులకు పైగా అనగా రూ.884.13 కోట్లు విలువైన ఇనుప ఖనిజం తవ్వకాలు అక్రమంగా చేసుకోవడం జరిగింది. 2006లో తాను గాలి జనార్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు, ఓఎంసీ అక్రమ మైనింగ్ కేసు ఆయనను జైలుకు పంపుతుందని ఇంతకముందే చెప్పినట్లు, తన పూర్వీకులు ఓబుళాపురం వద్ద మలపనగుడికి చెందిన వారు. జనార్ధన్‌రెడ్డి అండ్ గ్యాంగ్ అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో జరిపి తమ తాతల భూమిని స్వాధీన పరుచుకున్నారు. 2008లో తన అధికారాన్ని గాలి జనార్ధన్‌రెడ్డి వినియోగించి మంత్రి అయ్యాక అంతర్ రాష్ట్ర సరిహద్దులను చెరిపేశారు. 2009లో తాను సుప్రీంకోర్టుకు సాక్ష్యాధారాలను సమర్పించిన అనంతరం ఓఎంసీ కంపెనీని మూసివేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి సీఎం రోశయ్య కేసును సీబీఐకు అప్పగించగా గాలి జనార్ధన్‌రెడ్డిని అపరాధిగా చార్జిషీట్‌లో పేర్కొన్నారు. 2011లో సీబీఐ ఆయనను అరెస్టు చేసింది. ఇన్నాళ్లకు తిరిగి సీబీఐ కోర్టు ఆయనను దోషిగా ప్రకటించింది. వారు సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్తే తాను మళ్లీ అందుకు వ్యతిరేకంగా పోరాటం జరుపుతానని టపాల్ గణేష్ తెలిపారు.

